తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
23 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

## 'జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్' లో చీఫ్ ప్రమోటర్, ప్రమోటర్ల ఎన్నికలు

### గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య యాదవు



**కరీంనగర్, నవంబర్ 22 (జనంసాక్షి) :**
ఈ నెల 18న మంగళవారం రోజున ప్రభుత్వ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ మహాసభలో చీఫ్ ప్రమోటర్ , ప్రమోటర్లుగా 12 మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య యాదవు మాట్లాడుతూ... ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులకు తాత్కాలిక (అడహక్) కమిటీ ఎన్నికలని తెలిపారు. కానీ వారు చైర్మన్, డైరెక్టర్లు అని ప్రెస్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం జరిగినది. ఆ రోజు ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులకు తాత్కాలిక(అడహక్) కమిటీ అని, డిసెంబర్ 2025లో పూర్తిస్థాయి ఎన్నికలు నిర్వహిస్తామని జిల్లా అధికారులు స్పష్టంగా వివరించడం జరిగినది. కానీ దానికి బదులుగా మేము చైర్మన్, డైరెక్టర్ అని అసత్య, తప్పుడు ప్రచారం చేసుకోవడం వలన గ్రామాల అధ్యక్షులంతా అయోమయంలో పడుతున్నారని ఇట్టి విషయమై జిల్లా అధికారులు స్పష్టమైన వివరణ ప్రెస్ ద్వారా జిల్లా సభ్యులందరికి తెలియపరచవలసిందిగా కోరుచున్నామని బండి మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సందబోయిన ప్రసాద్ యాదవ్, బోయిని పోచమల్లు యాదవ్, శంకర్ యాదవ్, పరశురాముల యాదవ్, నాగరాజు యాదవ్, ఇతర సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

**ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే**

# గంభీర్ పూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

### కల్యాణ లక్ష్మి, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీను



**కథలాపూర్ నవంబర్ 22 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ గారి విగ్రహ ఆవిష్కరణ స్థానిక సాధన సభ్యులు ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ స్థానిక సాధన సభ్యులు ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలలో తెలంగాణ నుంచి పోరాడిన వీర నారిగా ఆమెను అభివర్ణించారు, ఆమె పోరాడిన పోరాటం తెలంగాణలోని ప్రతి పోరాట యోధునికి కూడా

**మిగతా 2లో**

## మహిళలే కేంద్రంగా సంక్షేమ పథకాలు అమలు

### సర్కారు సారేగా మహిళలకు చీరలు పంపిణీ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**జనంసాక్షి గంగాధర:**
సంక్షేమం కోసం మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శనివారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 31మందికి 31,03,596 లక్షల రూపాయల కళ్యాణలక్ష్మి చెక్కులు,34మందికి 8,57,500 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడుతూ మహిళలే కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేసి వారి ఆత్మ గౌరవానికి తోడ్పాటును అందిస్తుందని అన్నారు చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరను అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి చీరల తయారి ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా ఉపాధి దొరికిందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన చీరలను చూసి ఆడపడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దమ్మని రాము,తహసిల్దార్ అంబటి రజిత,మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్,ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు గుజ్జుల బాపురెడ్డి,కర్ర విద్యాసాగర్ రెడ్డి,అట్ల శేఖర్ రెడ్డి,మంత్రి మహేందర్, గడ్డం అంజయ్య,దోమకొండ మహేష్,దీకొండ మధు, బెజ్జెంకి కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.



## అతివలు అన్నిరంగాల్లో ముందుండాలి

### చీరల పంపిణీలో మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి):**
అతివలు అన్నిరంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం రోజు మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ తో కలిసి ఆయన మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని, ఆర్థికంగా బలోపేతమయ్యేలా వారిని ప్రోత్సహిస్తున్నదన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలను ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నదన్నారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలను బీఆర్ఎస్ సర్కార్ మోసం చేయగా,

**వార్తా లోపలి పేజీలో**

# బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బోయినపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి)**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పీ హెచ్ సీ తనిఖీ**
బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడాతు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్



దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.



# ఆపరేషన్ కగార్ నువెంటనే నిలిపివేయాలి

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన



**సిరిసిల్ల టౌన్ నవంబర్ 22 (జనం సాక్షి)**ఆపరేషన్ కగార్ పేరిట సాగుతున్న బూటకపు ఎన్ కౌంటర్ లను వెంటనే నిలిపివేయాలని కోరుతూ సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ దండకారణ్యంలో సహా ఆదివాసి మైనార్టీ జాతుల ప్రాంతాల నుండి ప్రభుత్వం సైనిక ఇతర సామూహిక బలగాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అడవులను అటవీ సంపదలను బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే ప్రభుత్వం ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. మావోయిస్టులను అంతమొందిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సహాయ మంత్రి బండి సుజయ్ పదేపదే ప్రకటిస్తూ బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ వందలాది మంది మావోయిస్టులను ఆదివాసులను క్రూరంగా హతమార్చడాన్ని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలన్నారు. ఎన్ కౌంటర్ లపై తక్షణమే సమగ్రమైన విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, టి జె ఎస్ జిల్లా నాయకులు బొజ్జ కనకయ్య, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు గుంటి వేణు, సోమ నాగరాజు, కోడం రమణ, మీస లక్ష్మణ్, మంత్రి చంద్రన్న, ఎలిగేటి రాజశేఖర్, అంగూరి రంజిత్, వజ్రక్క, రాజేశ్వరిలు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన కార్గో సేవలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనంసాక్షి)**రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో కార్గో సేవలు నిర్వహిస్తున్నారు. కార్గో సేవల వల్ల వ్యాపారస్తులు సామాగ్రి త్వరగా చేరుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహిస్తున్న కార్గో సేవలు గత 15 రోజుల నుండి నిలిచి పోవడంతో వ్యాపారస్తులు పలు ఇబ్బందులు పడుతు న్నారు.ఈ విషయంపై వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ ను వివరణ కోరగా కాంట్రాక్టర్ కార్గో సేవలు నుండి తప్పుకోవడం వల్ల సేవలు నిలిచిపోయాయని కరీంనగర్ రివిజన్ పరిధిలో వేములవాడ కార్గో సేవల కోసం టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారని త్వరలోనే కార్గో సేవలు మళ్లీ వ్యాపారస్తులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# సిరిసిల్లలో పాట చిత్రీకరణ



**సిరిసిల్ల టౌన్ నవంబర్ 22 (జనం సాక్షి)** సిరిసిల్ల లోని మానేరు నది తీరాన ఓ పాట చిత్రీకరణ జరిగింది.ప్రణ్మయిఎంటర్ టైన్మెంట్ ఆధ్వర్యంలో ఫోక్ సాంగ్"పైటెక్కిపోతావా దుబాయిదేశం " పాట చిత్రీకరణ జరిగింది. నటీనటులు జబర్దస్త్ యాంకర్, బ్రహ్మముడి సీరియల్ హీరో మానస్, హీరోయిన్ సుప్రియ లు ప్రధాన పాత్రలో పోషించగా సిరిసిల్ల జిల్లాకు చెందిన నృత్య బృందం పాల్గొంది. కొరియోగ్రఫీ ఫణి కృష్ణ మాట్లాడుతూ ఈ పాట ప్రతి ఒక్కరిని ఉత్సాహపరుస్తుందని, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. కొరియోగ్రఫీ ఫణి కృష్ణ, వీడియో గ్రాఫర్ శివ సిరిసిల్ల కు చెందినవారు కావడంతో సిరిసిల్లలోని మానేరు నది తీరాన అంబా భవాని టెంపుల్ వద్ద భారీపాట చిత్రీకరణ జరిగింది.

# గాయపడిన వ్యక్తిని పరామర్శ

**ముత్తారం నవంబర్ 22 (జనంసాక్షి)** ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని మాజీ జడ్పిటిటి చొప్పరి సదానందం పరామర్శించారు.ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి శ్రీధర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో పొందిన అనంతరం ఇంటికి వచ్చిన శ్రీధర్ ను అయన పరామర్శించి గాయాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు వినీత్,పేగుడ కుమార్ కాశివోజుల శ్రీనివాస్,లక్కీరెడ్డి నర్సింహా రెడ్డి,కొక్కిస అశోక్ తోపాటు కార్యకర్తలు ఉన్నారు.

# రాజ్యాంగం విశిష్టత పై విద్యార్థులకు వ్యాస రచన పోటీ



**సైదాపూర్ నవంబర్ 22 (జనం సాక్షి)** భారత రాజ్యంగా దినోత్సవం పురస్కరించుకొని హుస్నాబాద్ జాక్ ఆధ్వర్యంలో డ్యాగాల సారయ్య,పెట్టం కుమారస్వామిల సమక్షంలో శనివారం మండలంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల ,సోమారంలోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు రాజ్యాంగం విశిష్టత పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాక్ బాధ్యులు డ్యాగల సారయ్య మాట్లాడుతూ...శతాబ్దాల బ్రిటీష్ రాజరిక పాలన అంతమైన తర్వాత మనదేశాన్ని మనమే పరిపాలించుకోవాలని,దృడ నిశ్చయం తో ప్రజలే కేంద్రంగా,ప్రజా సమస్యలే ప్రదానంగా,ప్రజాభివృద్దే ప్రభుత్వం లక్ష్యంగా ప్రజాస్వామ్య వ్యవస్థ పురుడు పోసుకుందని,ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి, పార్లమెంటరీ పాలన కొనసాగడానికి శాసన నిర్మాణ శాఖ,కార్యనిర్వహణ శాఖ,న్యాయశాఖ పునాదులుగా ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టుగా రాజ్యాంగం ఏర్పాటు జరిగిందని,భారత దేశంలో ప్రతి పౌరుడు సామాజిక,ఆర్థిక,రాజకీయ,సమానత్వం స్వేచ్ఛ,సౌ భ్రాతృత్వం కలిగేలా,రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు కల్పిస్తూ,దేశానికి ప్రతి పౌరుడు చేయవలసిన విధులు కల్పించారనీ,ఆస్తులు అంతస్తులు,కులం,మతం వర్గం భేదం లేకుండా ఓటు అనే ఆయుధాన్ని అందించి సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించారని,ప్రజలే న్యాయ నిర్ణేతలుగా భారత పౌరులుగా రాజ్యాంగం గుర్తించడం జరిగిందని అందుకే లిఖిత రాజ్యాంగం 75 సంవత్సరాలుగా కీర్తించడం దేశప్రజలందరీ గర్వకారణమని అన్నారు.ఇక్కడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సపాల్ రవి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## "టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్" కాశిపాకకు ఆర్.జీ.పీ.యస్ జాతీయ కన్వీనర్ బాధ్యతలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ రాజకీయాల్లోకి దూసుకెళ్తున్న యువ నాయకత్వానికి శనివారం రోజు అత్యున్నత గౌరవం లభించింది. విద్యార్థి దశ నుండి సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో సేవలు అందిస్తున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కరీంనగర్‌కు చెందిన ప్రముఖ యువ నాయకులు రాజేష్ కాశిపాకను 'రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్' (ఆర్.జి.పి.ఆర్.ఎస్) జాతీయ కన్వీనర్‌గా నియమిస్తూ.. ఏఐసీసీ సంచలన నిర్ణయం తీసుకుంది. జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ ఆర్.జీ.పీ.యస్. జాతీయ ఆఫీస్ బేరర్ల నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. అందులో తెలంగాణ నుండి ఏకైక వ్యక్తిగా, రాష్ట్ర యువ శక్తికి ప్రతీకగా రాజేష్ కాశిపాక పేరు ప్రముఖంగా ప్రకటించబడింది. స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా పనిచేసే ఆర్.జీ.పీ.యస్. కార్యవర్గంలో ఈ అత్యంత కీలకమైన బాధ్యతను ఆయనకు అప్పగించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలపై ఆయనకున్న సమగ్ర అవగాహన, క్షేత్ర స్థాయిలో ఆయన చేసిన అలుపెరగని పోరాటం, పార్టీ సిద్ధాంతాలపై ఆయనకున్న విశ్వాసానికి దక్కిన అత్యుత్తమ గుర్తింపుగా భావించవచ్చు. ఈ నియామకం జాతీయ స్థాయిలో తెలంగాణ నాయకత్వానికి దక్కిన ప్రతిష్టాత్మక గౌరవంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా రాజేష్ కాశిపాక ఉద్వేగంతో స్పందిస్తూ.. ఒక సాధారణ కార్యకర్తగా, తెలంగాణ మట్టి నుండి వచ్చిన తనకు సోనియా గాంధీ దార్శనికత, రాహుల్ గాంధీ అపారమైన విశ్వాసం , ప్రియాంక గాంధీ , మల్లికార్జున్ కార్గే మార్గదర్శకత్వంలో ఆర్.జీ.పీ.యస్ జాతీయ కన్వీనర్‌గా సేవ చేసే అవకాశం లభించినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత కేవలం పదవి కాదని భారత ప్రజాస్వామ్య మూలాలైన స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను నెరవేర్చేందుకు దొరికిన పవిత్ర అవకాశంగా భావిస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా పంచాయతీ రాజ్ వ్యవస్థలకు పూర్తి రాజ్యాంగ అధికారాలు, నిధులు అందేలా పోరాడుతానని అన్నారు. అంకిత భావం, నిజాయితీతో తెలంగాణ రాష్ట్రం గర్వించేలా పనిచేస్తానని రాజేష్ తెలిపారు. రాజేష్ కాశిపాక నియామకాన్ని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్ అడ్లూరి, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లు సహా పార్టీ అగ్ర నాయకత్వం అభినందించింది. ఆయన నాయకత్వంలో స్థానిక వ్యవస్థలు సరికొత్త శక్తిని పుంజుకుంటాయని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని నాయకులు దృఢంగా విశ్వాసం వ్యక్తం చేశారు.

# మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడలను రద్దు చేయాలి

## ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి. బి అశోక్



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 22 (జనంసాక్షి)** : మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక కోడలను రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి. బి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ 8వ కాలనీ సెంటర్‌లో లేబర్ కోడ్ ఆర్డర్ కాపీలను ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌లను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బీహార్ ఎన్ని కల పర్యవసరంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందని 80 కోట్ల మంది ప్రజలు ఐదు కిలోల ఉచిత రేషన్ పై ఆధారపడడం కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజలు దయనీయమైన లేమి వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజార్టీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించాయన్నారు. సంప్రదింపుల కోసం కోడ్ యూనియన్ల చేసిన విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఈ కోడ్‌లను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించలేదని అయినప్పటికీ ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు. కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉందని, దేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవి తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు లేదా ఈఎస్ఐ పిఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. ఈ కోడ్‌ల ప్రకటన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడుల రద్దుకై అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కె.రాజేశ్వరి, ఈ. లింగయ్య, అక్కపాక రాయమల్లు, ఎన్. నాగరాజు, నరేష్, ఆర్. మధునమ్మ, లక్ష్మణ్, రజిత, జి సామి, జి కొమరమ్మ, పెద్ద లక్ష్మి, రాణి. తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన విద్యార్థులు



**సుల్తానాబాద్,నవంబర్ 22(జనంసాక్షి) :** గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో పెద్దపల్లి మై భారత్, స్పోర్ట్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి,శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్,ఎస్,ఎస్ సిహెచ్ ప్రభాకర్, స్పోర్ట్స్ ఇంచార్జి కే.సునిల్, మాధవిలత, దేవేందర్, నిర్మల, అరుణ, రాజేందర్, మమత మరియు యువకులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన



సుల్తానాబాద్,నవంబర్ 22(జనంసాక్షి) : మండలంలోని గర్రెపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పురోహితులు పూసాల నాగరాజు శర్మ చే పాఠశాల ప్రాంగణంలో విగ్నేశ్వర మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, చైర్ పర్సన్ గౌతమి, ఉపాధ్యాయులు జయప్రద, అరుణ, వెంకటేశ్వర్లు, రవి ప్రసాద్, విద్యా వాలంటీర్లు, విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## మన బడి మన బాధ్యత సర్కార్ బడిని కాపాడుకుందాం



**ఉమ్మడి మేడిపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి):** నూతనంగా ఏర్పడిన భీమారం మండల కేంద్రానికి చెందిన పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, బద్ధం వినయ్ రెడ్డి లు ప్రాథమిక పాఠశాలలో మొదలై ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు రాక ఉపాధి లేక కాండంతరాలు ధాటి గల్ఫ్ దేశాలకు వెళ్లిన కన్నతల్లి లాంటి ఊరును విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్ ను మార్వకుండా ప్రభుత్వ పాఠశాల లో కొన్ని సమస్యలు ఉన్నాయని తెలుసుకొని వెంటనే స్పందించి తాము చిన్ననాడు చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు దాదాపు 20.000 రూపాయలను వెచ్చించి అభివృద్ధి లో భాగమయ్యారు భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాల కొరకు విద్యార్థుల అవసరలకొరకు సేవలు అందించడం లో ముందుంటామని వారు అన్నారు. పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి బద్ధం వినయ్ రెడ్డి లను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు భీమారం గ్రామభివృద్ధి కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# ఐదు మండలాల విద్యార్థుల

## వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ నిర్వహణ



**మేడిపల్లి,నవంబర్ 22 (జనంసాక్షి):** మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ హరిత దళం కార్యక్రమం జిల్లా స్థాయి వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ నిర్వహించారు ,ఇందులో మేడిపల్లి, భీమారం,రాయికల్ ,కోరుట్ల, జగిత్యాల మండలాల ఉన్నత పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు , కట్లకుంట పాఠశాల విద్యార్థులు చెత్త నుండి ఉపయోగపడే , వినూత్న ప్రదర్శనలు ప్రదర్శించారు.ఈ ప్రదర్శన లో మొదటి స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్గల్ గ్రామ విద్యార్థులు పి మాన్విత,మానస, రెండవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట గ్రామ విద్యార్థులు నందిని, వైష్ణవి,మూడవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీకాంత్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్లకుంట కు చెందిన అభిజ్ఞ, మాదాసు హర్షిత, కన్సోలేషన్ ప్రైజ్ మేడిపల్లి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సృజన్,వర్షిత్ లు బహుమతులు పొందారు.కార్యక్రమంలో జిల్లా సెక్టారియల్ అధికారి రాజేష్ మాట్లాడుతూ వినూత్నంగా ఉన్నాయని పనికిరాని వస్తువంటూ ఏది లేదని మరో రకంగా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చో ఈ ప్రదర్శన నిలిచిందని అన్నారు, మేడిపల్లి భీమారం మండలాల మండల విద్యాధికారులు శ్రీ లక్ష్మీ నర్సయ్య మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్యడిమాండ్




**సుల్తానాబాద్,నవంబర్ 22(జనంసాక్షి) :** సిఐటియు, సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కార్డులకు, వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ శుక్రవారం నాలుగు లేబర్ కోడ్ల అమలుకు నోటివి కేషన్ జారీ చేసింది. కార్మిక హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించు కోవాలని తాండ్ర అంజయ్య డిమాండ్ చేశారు. వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020), వృత్తిపరమైన భద్రతా, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020)ను నవంబర్ 21, 2025 నుండి అమలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ఇది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసం చేసిన నష్టదాయక నిర్ణయమని పేర్కొన్నారు. తద్వారా కేంద్రం కార్మిక నిబంధనలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు. పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలిపారు. ఆత్మనిర్భర్ పేరుతో మోడీ సర్కార్ బరితెగించి ఈ చర్యకు పూనుకున్నదని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2020 నుంచి 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మె వరకు ఐదేండ్లపాటు సమ్మెలు, పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. అయినా కోట్లాది మంది కార్మికుల నిరసనలను కేంద్రం పరిగణలోకి తీసుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఉన్నదని మరో సారి రుజువు చేసుకున్నదని గుర్తు చేశారు. లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ నిర్ణయించడంతో యాజమాన్యాల దోపిడీకి అంతు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, వేగోల శంకర్ గౌడ్, చందు, అనిల్, సది, రాజు, రాము, లక్ష్మణ్, తిరుపతి, శీను, వెంకటస్వామి, అశోక్, కృష్ణ, వసంత్, మల్లేష్, నారాయణ, సతీష్, శంకర్, సంతోష్, రమేష్, శ్రీనివాస్, మహేష్, రాజయ్య, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న చలో కలెక్టరేట్.ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల ధర్నాకు తరలిరండి

### ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు



**సుల్తానాబాద్,నవంబర్ 22(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో గోదావరిఖని మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు శానిటేషన్. సెక్యూరిటీ. ఎక్స్రే. డార్క్ రూమ్. పేషంట్ కేర్. తదితర కాంట్రాక్టు కార్మికులు. డిసెంబర్ 1న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు తరలి రావాలని. ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కార్మికులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 నుండి 4, వరకు ఆసుపత్రుల ముందు నిరసన కార్యక్రమాలు డిసెంబర్ 5,న అన్ని ఆసుపత్రుల్లో మెరుపు సమ్మె చేపట్టడం జరుగుతుందని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న కనీస వేతనాలు. టెండర్ కాలపరిమితి అయిపోయిన ఎక్స్టెన్షన్ టెండర్ కొనసాగింపు విధానం రద్దు. ప్రతినెలా ఒకటవ తేదీలో ట్రెజరీల ద్వారా కార్మికుల బ్యాంకు ఖాతాలో 26 వేల వేతనం చెల్లించాలని ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, సంవత్సరానికి 8.33 శాతం బోనస్ చెల్లించాలని,తదితర సమస్యల పరిష్కారం కై డిసెంబర్ 1న పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు తరలి రావాలని కడారి సునీల్ కాంట్రాక్టు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. వివిధ రకాల యూనియన్ జండాలకు అతీతంగా జరిగే ఈ ధర్నాకు ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికులు అందరూ పాల్గొని ఐక్యత హక్కులు సాధనకై ముందుకు రావాలనికడారి సునీల్ పిలుపునిచ్చారు.

## అయ్యప్ప అలయంలో అన్నప్రసాదం ప్రారంభం



**మెట్ పల్లి, నవంబర్ 22 (జనం సాక్షి)**మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అదివారం నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అయ్యప్పస్వామి అలయకమిటి పెర్కొన్నారు.నవంబర్ 23 నుండి జనవరి 07 వరకు అయ్యప్ప స్వామి దిక్షపరులకు మధ్యహ్నం పన్నెండు గంటలకు ముప్పై నిముషాల నుండి మూడు గంటలవరకు బిక్ష సౌకర్యం ఉంటుదని,ఇతరప్రాతల నుండి వచ్చే అయ్యప్ప స్వామి దిక్ష పరులు అలయం లో బిక్ష కు వచ్చి ఇట్టి అవకాశం ను వినియెగించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్,ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి వుజ్జగిరి శ్రీనివాస్,మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్,కమిటీ సభ్యులు అవుట్ల లక్ష్మణ్,పుల్ల చిన్నయ్య, కోటగిరి తిరుమల చారి,బండి మణిదిఫ్,అయ్యప్ప స్వామి దీక్ష పరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



**ముత్తారం నవంబర్ 22(జనంసాక్షి)** నేషనల్ వైవే నిర్మాణ పనులకు మట్టిని తరలించేందుకు వచ్చిన అధికారులను శనివారం గ్రామస్తులు అడ్డుకున్నారు.ముత్తారం మండలం పారుపల్లి పరిధిలోని శాల గుండ్లపల్లి గుట్టకు నేషనల్ హైవే మట్టి తవ్వకం కోసం పర్మిషన్ తీసుకోగా నేడు మట్టి తీసేందుకు వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు.గ్రామంలోని రైతులు ఐకెపి కోసం గత 15 రోజుల క్రితం సొంత ఖర్చులతోని ఆ గుట్టకు ఉన్న చెట్లపొదలు అన్ని తొలగించి వరి ధాన్యం ఆరపోసుకున్నారు అదే గుట్టకు నేషనల్ హైవే వాళ్లకు పర్మిషన్ ఇయ్యడమేందని వారు వాపోయారు.గుట్ట నుండి మట్టి తీసుకెళ్తే మేము కొనుగోలు కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలని వారు అచ్చిన రెవెన్యూ సిబ్బంది పోలీసు వాళ్ళని డిమాండ్ చేశారు.ఈ సంఘటన స్థలానికి చేరుకున్న ముత్తారం ఎస్సై రవికుమార్ గ్రామస్తులను సముదయించారు.

# చెత్తను కాల్చడం దుష్ప్రభావం చూపుతోంది..

## - నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
చెత్తను కాల్చడం వలన పర్యావరణంపై దుష్ప్రభావపడుతుందని, ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను తగలబెట్టడం నేరమని ఇందుకు ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కో-ఆర్డినేటర్, తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గుర్ల అంజన్ కుమార్, నగరపాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

# ఎవరు సహకరించకపోయిన ఈఎస్ఐ నిర్మాణం ఆగదు..

○ ఢిల్లీలో తీవ్ర కృషి చేసిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ○ ఏర్పాట్ల విషయంలో ఎంపీ అసంతృప్తి

**రామగుండం, జనంసాక్షి :**
రామగుండంలో ఈఎస్ఐ అస్పత్రి నిర్మాణ విషయంలో ఎవరు సహకరించినా..సహకరించక పోయినా ఈఎస్ఐ అస్పత్రి నిర్మాణం ఆగదని..ప్రజల సహకారంతో నిర్మించి తీరుతానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.రామగుండంలోని ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని శుక్రవారం రాత్రి సందర్శించి మాట్లాడారు.కాగా స్థల పరిశీలనకు ఎంపీ వస్తున్న విషయం తెలిసినప్పటికి అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవటం,ప్రోటోకాల్ పాటించక పోవటంపట్ల అయన అసంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇక్కడ ఈఎస్ఐ నిర్మాణం కొరకు ఏడాది కాలంగా ఢిల్లీలో మంత్రి వివేక్‌వెంకటస్వామితో పాటు తాను తీవ్రకృషి చేశానని కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్సుఖ్‌మాల్యతో అనేకసార్లు విన్నవించామన్నారు.అయన సహకారంతో రూ. 150 కోట్ల నిధులతో నిర్మాణానికి టెండర్లు కూడా ప్రకటించారన్నారు.తాను ఇంత కృషి చేస్తున్న ఇక్కడ ఒక్క అధికారి కూడా నోరుమేదపటం లేదని, తన తండ్రి వివేక్‌వెంకటస్వామితో పాటు తనను ప్రజలు ఆశీర్వదించారని, తాను ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న నన్ను నమ్మిన ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానన్నారు.లక్షల మంది కార్మికులకు ఉపయోగపడే ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కట్టి తీరుతానన్నారు.అయన వెంట కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ. ఆర్డిఓ గంగయ్య. తహసీల్దార్ శ్రీపాదఈశ్వర్.డాక్టర్లు కగేశ్వర్‌రావు,అన్వేష్‌కుమార్, కిరణ్‌కుమార్, రైల్వే డిఆర్‌యు సీసీ సభ్యులు అనుమాస శ్రీనివాస్,గుమ్మడి కుమారస్వామి,దుబ్బాసి మల్లేష్,బొంకూరి



మధు, రాచకొండ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**ప్రోటోకాల్ పాటించలేదని దళిత నేతల ఆగ్రహం:**
రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలనకు శుక్రవారం రాత్రి గడ్డం వంశీ కృష్ణ వచ్చిన సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవటంపై దళిత సంఘాల నేతలు గుమ్మడి కుమారస్వామి,బొంకూరి మధు, దుబ్బాసి మల్లేష్, రాచకొండ వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎంపీ దళితుడైనందునే వివక్షచూపిస్తూ ప్రోటోకాల్ పాటించటం లేదని తీవ్రంగా మండిపడ్డారు. ఈఎస్ఐ ఆసుపత్రి సందర్శనకు ఒకరోజు ముందే జిల్లా కలెక్టర్‌కు సైతం తెలిపారని, అయిన టెంట్లు, కుర్చీలు, చీకటిపూట లైట్లు ఏర్పాట్లు చేయలేదని, చిమ్మ చీకట్లో ఒక ఎంపీ ఎలా సందర్శిస్తారని. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని అన్నారు.

# జీపీవో సంఘ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**కామారెడ్డి నవంబర్ 22( జనం సాక్షి)**
గ్రామపాలన అధికారుల సంఘం నూతన ఆవిర్భావ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఆర్ ఎస్ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరంజీవి, సంఘ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అర్ అండ్ బీ అతిథి గృగంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో వీఆర్ఏలుగా పని చేసి .. గత ప్రభుత్వం తమను వివిధ శాఖలకు పంపిందన్నారు. కాగా మాతృసంస్థ రెవెన్యూ లోకి మార్చాలని వీఆర్ఏలుగా గతంలో అనేక పోరాటాలు చేశామన్నారు. ఆ పోరాటాల ఫలితం.. ప్రస్తుతం ఏర్పడిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తమను గ్రామపాలన అధికారులుగా గుర్తించిందని అన్నారు. ఆయా గ్రామాల బాధ్యతలు అప్పజెప్పడం సంతోషంగా ఉందన్నారు. కాగా ప్రస్తుతం జీపీవోలుగా నియామకమైన సందర్భంగా తమకంటూ ఓ సంఘం ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ఆవిర్భావ సభకు ఏర్పాటు చేసి ఆదివారం హైదరాబాద్



లోని సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఆవిర్భావ సభ ఉంటుందన్నారు. ఉద్యోగుల హక్కులు, ఐక్యత కోసం ఈ సభలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులు గా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జీపీవో ఉద్యోగ సంఘ ప్రతినిధులు దుబాషి మాణిక్యం, సూరజ్ కుమార్, సంజీవులు, అశోక్, భాస్కర్ రాజు, సాయిలు, బలరాం, రవి, ప్రవీణ, సతీష్, రవి, సాయిలు, రవి పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

○ మండల వ్యవసాయ అధికారి సందీప్ ○ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి
○ లైసెన్స్ రెన్యువల్, సోర్స్ సర్టిఫికెట్, ఓ ఫామ్స్ ఆడ్ చేసుకోవాలి

**కోనరావుపేట(జనంసాక్షి):**
రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సందీప్ హెచ్చరించారు. రబీ సీజన్ సాగు పై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ రైతు వేదికలో శనివారం డీలర్లకు,



రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని, ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్‌కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలని తెలిపారు. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎ ఈ ఓ పద్మ, డీలర్లు పాల్గొన్నారు.

# నిమ్మపెల్లిలో చీరల పంపిణీ

**హాజరుకాని సీనియర్ కాంగ్రెస్ నాయకులు**



**కోనరావుపేట(జనంసాక్షి):**
ప్రభుత్వం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మండలంలోని నిమ్మపెల్లి గ్రామంలో పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు నిర్వహిం చారు.ఇందుకు అదే గ్రామంలో ఉన్న సీనియర్ నాయకులను పిలవకుండా వేరే నాయకులు వచ్చి పంపిణీ చేయడం సరైనది కాదని ఏ గ్రామంలో నాయకులు ఆ గ్రామంలో పంపిణీ చేయమని ప్రభుత్వ విప్ ఆదేశించారు కానీ ఆ గ్రామంలో సీనియర్లకు తెలవకుండా నాయకుడు వచ్చి పంపిణీ చేశారు ఈ విషయమై సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో శనివారం నిమ్మపెల్లిలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమానికి వేరే గ్రామ నాయకుడు వచ్చి తమపై పెత్తనం చెలాయించడం సరైంది కాదని మండిపడ్డారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి..

## జడ్జి టి.శ్రీనివాసరావు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి టి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం గోదావరిఖనిలోని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసూన అధ్యక్షతన న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి టి.శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని,చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.నేటి సమాజంలో యువత చెడుమార్గాల బారిన పడుతున్నారని,వాటిపట్ల జాగ్రత్త వహించాలన్నారు.ప్రస్తుతం సెల్‌ఫోన్ వాడకం అత్యవసరం తప్ప అనవసర సమయాల్లో ఎక్కువగా వినియోగిస్తున్నారని,అందులో వచ్చే మోసపూరిత ప్రకటనలు నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు.విద్యార్థులు చదువుకుంటూనే జీవితంలో స్థిరపడే విధంగా లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. చట్టాలపై అవగాహన ఉంటే గ్రామాల్లో తెలియని వారికి మీరే అవగాహన కల్పించాలన్నారు. వరకట్న సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్త పడాలని ఎలాంటి సమస్యలున్నా న్యాయ సేవ సంస్థను సంప్రదించాలన్నారు. యుక్త వయసులో చెడుమార్గాలు భయభ్రాంతులకు గురికాకుండా జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికారి సంస్థ ప్యానల్ లాయర్ జి. భూమయ్య,న్యాయవాది జె.అమరేశ్వర రావు, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అరుణకుమారి,విద్యార్థులు పాల్గొన్నారు.



## గంభీర్ పూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ



ఒక ఉద్యమమ్ పట్ల అవగాహనతో పాటు నేర్పును పెంపొందించిందని తెలిపారు. అనంతరం తండ్రియాలా గ్రామంలో నీ గంగపుత్రుల సంఘ భవనంలో నిర్వహించినటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, అలాగే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పంపిణీ కార్యక్రమంలో 52 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు గాను 17,3200 రూపాయలు, అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 40 మంది అర్హులకు 40,04640 రూపాయలను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయాలన్నటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తుందని పేదలకు సన్నబియ్యం, అలాగే నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, వంటి వాటితోపాటు అనేక పేద మధ్యతరగతి,సామాన్య మానవుల యొక్క సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు రూపంలో అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గతంలో తాండ్రియల్ గ్రామంలోని చెరువు మత్తడి పునరుద్ధీకరణకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుకు చేశారు, అలాగే ప్రస్తుతం కలిగొట సూరమ్మ ప్రాజెక్ట్ పూర్తి కావచ్చిందని దానివల్ల వేల ఎకరాలు సాగులోకి వస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, అక్క బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తోట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెగ్గరపు శ్రీహరి, రాష్ట్ర చేనేత కార్యవర్గ సభ్యుడు పులిహరి ప్రసాద్,రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, మండల్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, పబ్బ శ్రీనివాస్, మేదరవేణి రాజు, న్యావనంద్ శేఖర్, గడ్డం చిన్నారెడ్డి, వేముల కృష్ణ, మత్తారపు నరసయ్య, ఎమ్మార్వో వినోద్ కుమార్, అలాగే పలువురు గ్రామస్తులతో పాటు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌ల అమలు నోటిఫికేషన్ కాఫీల దహనం..

**రామగుండం, జనంసాక్షి :**
కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం లేబర్‌కోడ్‌లను అమలు చేయాలని విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిఐటియు అంతర్గాం మండల కమిటీ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆడారి నర్సింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి సిద్ధమైందని. లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే కార్మికుడు సంఘం పెట్టుకొనే హక్కు. సమ్మె చేసే హక్కు సామాజిక భద్రతను కోల్పోతారని అన్నారు. కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడారి నర్సింగరావు,తమ్మిన వేణి శంకర్, పెండ్రు మల్లారెడ్డి, పసుల భీమయ్య, జీడికంటి ఓదెలు, ధరణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 5 కోట్లు మంజూరు ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

**జనంసాక్షి గంగాధర:**
గంగాధర మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని విద్యార్థులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డిగ్రీ కళాశాల లేని సమస్యను గుర్తించి గంగాధర మండలంతో పాటు చుట్టూ ప్రక్కల మండలాలకు చెందిన పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచన చేసిన ఎమ్మెల్యే గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారని అన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఇక్కడి విద్యార్థుల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అతివలు అన్నిరంగాల్లో ముందుండాలి

### చీరల పంపిణీలో మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో.. కౌన్సెలింగ్ తరగతులు ప్రారంభం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కౌన్సెలింగ్ తరగతులు ప్రారంభమయ్యాయని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా తెలిపారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టార్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మూడవ సెమిస్టార్, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఐదవ సెమిస్టార్ తరగతులు (కౌన్సెలింగ్ తరగతులు) ప్రారంభమయ్యాయని సుబ్బారావు పేర్కొన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నామని స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా ఒక ప్రకటనలో తెలిపారు.

## లేబర్ కోడ్‌ల రద్దునకు కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలి

### ○ టీసీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
మోడీ ప్రభుత్వం నిరంకుశంగా కార్మికవర్గాన్ని అణిచివేసే ధోరణితో తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావని..లేబర్ కోడ్‌లను రద్దుచేసి కార్మికులకు హక్కు కల్పించే విధంగా చూడాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,కార్యదర్శి రాచకట్ల భాస్కర్, కమటం సందీప్ అన్నారు. అతి తక్కువ జీతాలతో కష్టపడుతూ శ్రమను కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టే విధంగా నరేంద్రమోడీ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. లేబర్ కోడ్లు తగ్గిస్తే సహించేది లేదని, కార్మిక క్షేత్రం ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలు చేస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలుల్లోకి తెస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా అబద్ధమని తెలిపారు. ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా,లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. ఇప్పుడు ఆ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు, ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారన్నారు. 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు, కంపెనీల యజమానులు ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భారత కార్మిక వర్గమంతా ఐక్యంగా మోడీ ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## 10వేల పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడమే గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ లక్ష్యం..

### 9స్కూళ్లలో 263మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ..

**చిగురుమామిడి జనంసాక్షి :**
10వేల పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడమే గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 9జిల్లా పరిషత్ హై స్కూల్, కేజీబీవీ,మోడల్ స్కూల్ లలో పదవ తరగతి చదువుతున్న 263మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి రాములు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కే సుజాత,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతులమీదుగా శనివారం విద్యార్థులకు అందించారు అందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లలో చదివే ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం నిరంతరము కొనసాగుతున్న మధురమ్మ ట్రస్ట్ సేవలు వెలకట్టలేమని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లలో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థులకు 2011సంవత్సరం నుండి పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరము 10,000 పరీక్ష ప్యాడ్లు ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు అందించడం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా గంగిశెట్టి మధురంబ మెమోరియల్ ట్రస్ట్ వారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.



## బీమాను సన్మానించిన ఆర్‌జీ-1 అధికారులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో డీవైఎస్ఈగా పర్చేజ్ డిపార్ట్‌మెంట్ లో విధులు నిర్వహిస్తున్న బీమా శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాఫ్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా అన్ని విభాగాల ఉన్నత అధికారులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం డి.లలిత్‌కుమార్ చేతుల మీదుగా ఆయనను సన్మానించి పూలాబోకే అందజేశారు. ట్రాన్స్‌ఫర్ రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చారు. ఆర్‌జీ-1లో కీలకమైన డివైయస్ పర్చేజ్‌లో ఆయన చేసిన పనులను జిఎం డి.లలిత్ కుమార్, ఏరియా అధికారులు కొనియాడారు. పర్చేజ్‌లో టెండర్స్, కొనుగోలు, అమ్మకాల లావాదేవీలలో ఆయన తీసుకున్న నిర్ణయాలు అంకితభావంతో..ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి ఎంతో కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, ఎజియం (ఐఇడి) ఆంజనేయులు,ఏరియా రక్షణ అధికారి సాయిప్రసాద్,డిజియం (ఫైనాన్స్) ధనలక్ష్మిభాయి, అధికారులు,రమేష్, రవీందర్‌రెడ్డి, మోహన్‌రావు, బ్రహ్మాజీ, సురేష్, లక్ష్మిరాజం, వేణు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

○ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం ○ రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ ○ గతంలో కంటే మెరుగ్గా ఇందిరమ్మ చీరల పంపిణీ ○ కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం నిధులు తీసుకొచ్చావో చర్చకు సిద్ధమా? ○ బండి సంజయ్ మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం హిందుత్వమా? ○ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**హుజురాబాద్, నవంబర్ 22 (జనం సాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతానికంటే భిన్నంగా ఈ సారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని, దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు. దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.

**- ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశావో చర్చకు సిద్ధమా?**

**- వొడితల ప్రణవ్**

కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కేసీఆర్ ఇంట్లో కెళ్లి, కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు. మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని, అధికారులను బెదిరించడం, మీడియా వారిని కొట్టడం, గవర్నర్ ని తిట్టడం, పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం, ఇసుక వ్యాపారులను బెదిరించడం, క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛి కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు. ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు.

**- లొట్టపీసు కేసులో కేటీఆర్ కు ఎందుకంత భయం..**

**వొడితల ప్రణవ్**

కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు. ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని అన్నారు.



**- బండి, ఈటల అభివృద్ధికి సహకరించండి**

**-వొడితల ప్రణవ్**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు. రైతుల విషయంలో బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని చిత్తశుద్ధి ఉన్న పార్టీగా బోనస్ ఇచ్చామని అన్నారు. ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని,మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించట్లేదని అన్నారు. ఇది బీజేపీ పార్టీకి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.

**-స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం,ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ వైపు ఉంది..ప్రణవ్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు. గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు. కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

# పేగు తెంచుకు పుట్టిన బిడ్డకు వెల 5 లక్షలకు బేరం

## 7 రోజుల పసికందు విక్రయ యత్నం భగ్నం.. కరీంనగర్ టూ టౌన్ పోలీసుల మెరుపు దాడి తల్లితో సహా మధ్యవర్తుల అరెస్ట్..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి):** పురిటి వాసన కూడా పోకముందే, కేవలం 7 రోజుల వయసున్న పసికందును విక్రయించడానికి యత్నించిన ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పేదరికం, భర్త వదిలేసాడన్న కారణంతో కన్నతల్లే బిడ్డను అమ్మకానికి పెట్టడం, దానికి మధ్యవర్తులు సహకరించిన ఘటన నగరంలో కలకలం రేపింది. వైజాగ్ కు చెందిన శీలం సాయిశ్రీ (22) అనే మహిళకు భర్తతో విబేధాలు రావడంతో గర్భిణిగా ఉన్న ఆమెను హైదరాబాద్ కు చెందిన స్నేహితులు అభినవ్, హీనా ఆశ్రయం కల్పించారు. నవంబర్ 14న సాయిశ్రీ గాంధీ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, సాయిశ్రీ ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకున్న అభినవ్, హీనా, బిడ్డను పోషించడం కష్టమని, ఎవరికైనా అమ్మితే డబ్బులు వస్తాయని ఆమెను నమ్మించారు. ఇందుకు సాయిశ్రీ ఒప్పుకోవడంతో, హీనా తనకు తెలిసిన పల్లవి, భవాని అనే మధ్యవర్తుల ద్వారా కరీంనగర్ లో బేరం కుదుర్చుకున్నారు. రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్న ముఠా, నవంబర్ 20న కారులో (అశోక్ అనే డ్రైవర్ తో) కరీంనగర్ చేరుకున్నారు. స్థానిక పెళ్లిళ్ల బ్రోకర్ భవాని సూచన మేరకు నగరంలోని ఆర్య ఆసుపత్రి వద్దకు వెళ్లి బిడ్డను కొనుగోలుదారులకు చూపించారు. అయితే అక్కడ డబ్బుల విషయంలో గొడవ జరగడం, అనుమానాస్పదంగా వ్యవహరించడాన్ని గమనించిన ఓ ఆటో డ్రైవర్ వెంటనే 'డయల్ 100'కు సమాచారం అందించారు. పోలీసులు అప్రమత్తం కావడంతో భయపడిన ముఠా అక్కడి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించింది. నిందితులను కిసాన్ నగర్ పెళ్లిళ్ల బ్రోకర్ భవాని ద్వారా రూ. 5 లక్షలు నగదు తీసుకుంటుండగా,



కరీంనగర్ టూ టౌన్ పోలీసులు (ఎస్.ఐ. జె. అరుణ్ బృందం) దాడి చేసి వారిని పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి పసికందును రక్షించి, విక్రయానికి తీసుకున్న నగదును (5 లక్షలను), కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లి సాయిశ్రీ, మధ్యవర్తులు హీనా, అభినవ్, భవాని, కారు డ్రైవర్ అశోక్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.